# పుష్యమి నక్షత్రము

పుష్యమి నక్షత్రము 4 పాదములు కర్కాటక రాశి యందు 3 భాగాల 20 లిప్తలు నుంచి 16 భాగాల 40 లిప్తలు వరకుండును.

మొదటి పాదము 3. 20 నుంచి 6. 40 - హు

రెండవ పాదము 6. 40 నుంచి 10. 00 - హే

మూడవ పాదము 10. 00 నుంచి 13. 20 - హో

నాలుగవ పాదము 13. 20 నుంచి 16. 40 - డా

1. జనన సమయమున దశాధిపతి : శని దశ 19 సంవత్సరములు
2. నక్షత్ర రాశ్యాదిపతి : చంద్రుడు
3. నక్షత్ర గణము : దేవగణము
4. నాడి : మధ్య నాడి
5. యోని : మేక
6. రజ్జు : కటి
7. నక్షత్రము : సవ్య
8. జాతి : పురుష
9. ప్రవృత్తి : తామస
10. స్థితి: పిత్త
11. జప సంఖ్య : 19,000
12. నవధాన్యములు : నువ్వులు
13. నక్షత్రాధిపతి : బృహస్పతి
14. ముఖము: ఊర్ధ్వ
15. ఇష్టదేవత: ఈశ్వర

16. అదృష్ట నక్షత్రము: రేవతి

17. వ్యతిరేక నక్షత్రము: ధనిష్ఠ

18. వేద నక్షత్రములు: పూర్వాషాడ

19. దరించ వలసిన రుద్రాక్ష: సప్తముఖి

20. అదృష్ట దిశ: ఉత్తర

21. అదృష్ట వారము: మంగళవారము

22. అదృష్ట రంగు: తెలుపు

23. ఉంగరపు రాయి: పుష్యరాగము

24. వర్ణం : వైశ్య

25. వృక్షము: పిప్పలి

26. పక్షి: నీరుకాకి

27. అనుకూల నక్షత్రములు: భరణి, రోహిణి, ఆశ్లేష హస్త, పూర్వాషాడ, శ్రవణం, ధనిష్ఠ

28. ప్రతికూల నక్షత్రము: ఆరుద్ర, పునర్వసు, మఖ, స్వాతి, విశాఖ, ధనిష్ఠ శతభిష, పూర్వాభాద్ర

## పుష్యమి నక్షత్రము వివిధ పాదములందు జన్మించిన దోషములు,స్వభావములు

ఈ నక్షత్రము నందు జన్మించిన వారు తెలివిగల వారి వుందురు, బంధువులచే ఆదరింప బడుదురు, ఏ పనిని మొదలు పెట్టినను చాలా పర్యాయములు ఆలోచించి మొదలు పెడుతారు, వివాహ విషమున భాగస్వామి నుంచి అనుకూలత తక్కువ , సంపద స్థిరముగా వుండదు, వింతైన అహంభావము కలవారు, వీరు ఇతరుల మాటలు విని తమ ఇష్టపూర్తిగా చేయుదురు, తమను ఇతరులు గౌరవించ వలెనని అనుకొంటారు, స్వతంత్ర భావములు కలవారు, కళల యందు నైపుణ్యము సంపాదిన్తు రు కోర్కెలు అధికము, స్వయంకృతాపరాధము వలన బాధ పడు చుందురు, ప్రతి విషయమును వివరముగా తెలుసుకోన గోరును, సంసార విషయములందు చిక్కులు ఉండును. ఈ నక్షత్ర జాతకులు బాల్యము నుండి యవ్వనము వరకు కష్ట జీవితము గడుపి ఒక స్థాయికి చేరుకుంటారు. తరువాత వ్యాపార, రాజకీయ, చలనచిత్ర రంగాలలో రాణిస్తారు. ప్రజాబాహుళ్యమును నియత్రించే ఉద్యోగాలలో నియమించబడతారు. పోటీ పరీక్షలలో విజయము సాధించి ఉన్నత స్థితికి చేరుకుంటారు. యవ్వనమ్ వచ్చిన తరువాత జీవితము అదృష్టానికి చేరువగా సాగుతుంది. వీరి ప్రజా సంబంధాలు, స్నేహసంబంధాలు పటిష్టంగా ఉంటాయి. ధర్మచింతన, న్యాయచింతన

ఉంటాయి. సౌమ్యముగా ఉంటారు. తప్పు చేసే వారిని సహించరు. ఎగుమతి, దిగుమతి వ్యాపారాలు లాభిస్తాయి తక్కువ సమయములో సరి అయిన నిర్ణయాలు చేస్తారు నిర్మొహమాతముగా మాట్లాడతారు దానస్వభావము కలిగి ఉంటారు. వీరికి మిమ్చి సలహాదారులు లభిస్తారు ఒకరిద్దరు తప్పుడు సలహాదాల వలన సమాజంలో అప్రతిష్టకు లోనౌతారు. వారి సలహాల వ్యక్తిగత జీతంలోను, సామాజిక జీవితములోను అపస్రుతులు ఎదురౌతాయి. జీవితములో గొప్ప విజయాలతో పాటు అపజయాలు ఎదురౌతాయి. తక్కువ స్థాయి మనుషులతో పోట్లాడవలసినఇబ్బందికర పరిస్థితులకు లోనౌతారు. నైతిక విలువలు లేని పైరి వర్గం, బంధువర్గం వలన ఇబ్బందులకు గురి ఔతారు. సామాజిక వర్గ సమీకరణలు, ప్రకృతి వైపరీత్యాలు ప్రత్యక్షంగాను, పరోక్షంగానూ నష్టాలకు గురి చేస్తాయి దైవ భక్తి అధికము, అధ్యాత్మిక రఘ్గములో అభ్యున్నతి సాధిస్తారు వైవాహిక జీవితములో ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. స్త్రీలు సంఘమునందు గౌరవ మర్యాదలు పొందుదురు, స్వాదు స్వభావము కలవారు, మతాభిమానములు అధికము, దైవభక్తి అధికము.

ఈ నక్షత్రము వారికి వివాహ విషయమున పుష్యమి ఏక నక్షత్రమైనను వివాహము చేయ వచ్చును, ఈ నక్షత్రమునకు అంగారక దోషము లేదు, మధ్యనాడి అధూవరులినాను సరిపోవును, పుష్యమి నక్షత్రము నందు జన్మించిన స్త్రీకిపూర్వాషాడ యందు జన్మించిన పురుషునితో వివాహము పనికి రాదు .

Sakalapoojalu